క్లుప్తంగా

అమ్మవారి సేవలో మంత్రి రోజా



తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు పద్మావతి అమ్మవారిని శుక్రవారం రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆమెకు డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో రమేష్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు

తిరుపతి కల్చరల్: మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జయంతి, పి.సాయిలక్ష్మి డిమాండ్ చేశారు. వారు శుక్రవారం మహిళలతో కలిసి కొర్లగుంట మారుతీనగర్‌లో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా మోదీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి మణిపూర్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.హేమలత, కోమలమ్మ, శాంతి, రాజు పాల్గొన్నారు.

రేపు చలో విజయవాడ

తిరుపతి కల్చరల్: ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్‌లో రిజర్వేషన్ రద్దును వ్యతిరేకిస్తూ ఆదివారం చలో విజయవాడ కార్యక్రమం చేపట్టనున్నట్టు ఏపీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జేఏసీ నేతలు ఎం.ప్రసాద్‌రావు, జె.భాస్కర్, ఎం.త్యాగరాజు తెలిపారు. వారు శుక్రవారం ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల వద్ద చలో విజయవాడ పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ విజయవాడ లెనిన్ సెంటర్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే సభకు వేలాదిగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, దళిత సంఘాల నేతలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దాసు, గాలి సుధాకర్, క్రిష్ణమూర్తి, ఎస్.సుబ్రమణ్యం, రఘు, గిరిజ, శివ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు ఆండాళ్ తిరువడిపురం ఉత్సవం

తిరుపతి కల్చరల్: గోవిందరాజస్వామి ఆలయంలో శనివారం ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ఘనంగా జరుగనుంది. ఆండాళ్ అమ్మవారి శాత్తుమొర సందర్భంగా శనివార ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు గోవిందరాజస్వామి, ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం చేస్తారు. సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు గోవిందరాజస్వామి, ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా వేంచేపు చేసి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజల అనంతరం అలిపిరి నుంచి రామ్‌నగర్ క్వార్టర్స్, గీతామందిరం, ఆర్‌ఎస్ మాడ వీధిలోని వైఖానసాచార్యుల ఆలయం, చిన్నజీయంగార్ మఠం మీదుగా ఊరేగింపుగా తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

రేపు శాస్త్రీయ సంగీత శిక్షణ

చిత్తూరు రూరల్: నగరంలోని రెవెన్యూ భవనంలో ఆదివారం ప్రజాహిత సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా శాస్త్రీయ సంగీత శిక్షణ నిర్వహించనున్నట్లు అధ్యక్షులు రాజరత్నం రెడ్డి తెలిపారు. ఆసక్తిగల పిల్లలు 9908274927కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

ఉన్నత స్థితికి చేర్చేది విద్య

కార్వేటినగరం: ప్రతి ఒక్కరినీ ఉన్నత స్థితికి చేర్చే మహోన్నతమైన ఆయుధం విద్య మాత్రమేనని ఎస్ఎస్ఏ ఏఈ నాగభూషణం తెలిపారు. ఆయన శుక్రవారం ఎంఈవో ఎం.విజయకుమార్‌తో కలిసి డీఎం పురం ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ తాను చిన్నతనంలో కడు పేదరికాన్ని అనుభవించానని తెలిపారు. పట్టెడు అన్నం కోసం జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్) కళాశాల ఆవరణలో యాచించానని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి నేడు ఈ స్థాయికి చేరానని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పోటీతత్వంతో విద్యనభ్యసించినప్పుడే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని సూచించారు. అప్పట్లో ప్రభుత్వం నుంచి ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యకు పెద్ద పీట వేశారని వివరించారు. ఇలాంటి సీఎంలు ఉన్నంత వరకు విద్యార్థులు ఎంతవరకైనా చదువుకోవచ్చని చెప్పారు. పాఠశాల హెచ్ఎం కేశవులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

- సీఎం జగనన్న పాలనలో ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు
- వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- నియోజకవర్గంలో 1,009 సర్టిఫికెట్లు పంపిణీ



కార్యక్రమానికి హాజరైన మహిళలు



సర్పంచ్ సుధాయాదవ్‌కు సీసీరోడ్ల నిర్మాణానికి రూ.35 లక్షల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతోందని, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజల అవసరాలను గడపలోనే తీరుస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొనియాడారు. తిరుపతి రూరల్ మండలం సాయినగర్ -1, పుదిపట్ల సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సాయినగర్ -1లో 515, పుదిపట్లలో 494 చొప్పున 1009 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నట్లు సగర్వంగా చెప్పుకునే స్థాయిలో వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగుతుందన్నారు. ఏ ఒక్కరైనా ఏదేని కారణంతో మాకు పథకాలు మంజూరు చేయలేదన్న సమస్య చంద్రగిరి నియోజకవర్గంలో కనిపించదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సాకులు చెప్పి తప్పించుకునే మనస్తత్వం తమది కాదని స్పష్టం చేశారు. సాయినగర్, పుదిపట్ల పంచాయతీల్లో రూ.17 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. అనంతరం పుదిపట్లలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.35 లక్షలను మంజూరు చేసిన ఉత్తర్వులను ఎంపీపీ మోహిత్‌రెడ్డి సర్పంచ్ బడి సుధాయాదవ్‌కు అందించారు.

జగనన్న సురక్ష అద్భుత కార్యక్రమం

ఇంటికే వచ్చి అడిగి మరీ సర్టిఫికెట్లను అందజేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం అద్భుతమని పుదిపట్ల సర్పంచ్ బడి సుధాయాదవ్ కొనియాడారు. స్కూల్ పిల్లలు సర్టిఫికెట్ల కోసం ఎన్నో కష్టాలు పడేవారని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. పంచాయతీలో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.35 లక్షలను మంజూరు చేసిన ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ డీవీ రమణ, ఎంపీటీసీలు శ్రీకాంత్, శ్రీరాములురెడ్డి, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు శ్రీరాములు, యువజన విభాగం మండల అధ్యక్షుడు పందేటి గోపి, మహేంద్ర పాల్గొన్నారు.

జగనన్న చెప్పాడంటే.. చేస్తాడంతే..

తిరుపతి రూరల్: ఇచ్చిన మాట ప్రకారం సాక్షర భారత్ మండల కో–ఆర్డినేటర్లకు మండల స్థాయిలో ఉద్యోగాలు కల్పించడం జగనన్నకే సాధ్యమైందని వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గంలోని స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్లుగా నియమితులైన శరత్ బాబు, గిరిబాబు, శంకరయ్య, వనజ గురువారం మోహిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విశేష కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్ని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారికి సూచించారు.

తిరుచ్చిపై పద్మావతి అమ్మవారి అనుగ్రహం



తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న పద్మావతి అమ్మవారు

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరులోని పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం తిరుచ్చి వాహనంపై ఊరేగుతూ భక్తులకు అనుగ్రహించారు. వారపు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు చేశారు. అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సమూర్తులను శ్రీకృష్ణ ముఖ మండపం వద్ద కొలువు దీర్చి కల్యాణోత్సవం చేశారు. సాయంత్రం అమ్మవారికి ఆలయ అలంకరణ మండపంలో ఊంజల్ సేవ చేపట్టారు. అనంతరం శ్రీవారి దేవేరి తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కటాక్షించారు. డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో రమేష్, సూపరింటెండెంట్లు మధు, శేషగిరి, ఏవీఎస్‌వో శైలేంద్రబాబు, వాహన ఇన్‌స్పెక్టర్ సుభాస్కర్ నాయుడు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకే ఉచిత వైద్య శిబిరాలు



వైద్య శిబిరాలను పరిశీలిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నెత్తకుప్పం, పుల్లమనాయుడుకండ్రిగ, కూనేపల్లి, కొత్తవేపకుప్పంలో నిర్వహించిన వైద్య శిబిరాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈసీజీ, షుగరు, బీపీ, కిడ్నీ, లివర్, థైరాయిడ్, కొలెస్ట్రాల్ తదితర 43 రకాల టెస్టులను ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, భానుకుమార్‌రెడ్డి, ఎంపీడీవో మహ్మద్‌రఫీ, తహసీల్దార్ చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


శరవేగంగా మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులు



తిమ్మినాయుడుపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న ఇంజినీర్

తిరుపతి తుడా: తిరుపతిలోని రోడ్లకు మహర్దశ పట్టింది. గతంలో తిరుపతి నగరం కొంత భాగంలోనే అభివృద్ధి ఆగిపోయింది. తద్వారా నగరంపై అధిక ఒత్తిడి, ట్రాఫిక్ ఇక్కట్లతో స్థానికులకు తిప్పలు తప్పడం లేదు. సరైన రోడ్ల వ్యవస్థ లేకపోవడమే ఇందుకు కారణమని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి గుర్తించారు. వెంటనే తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి సహకారంతో మేయర్ శిరీష అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ఆమోదాన్ని సాధించారు. ఈ నేపథ్యంలోనే నగర విస్తరణ, ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించడం, తిరుపతికి మరింతగా కనెక్టివిటీ పెంచాలన్న సంకల్పంతో 18 మాస్టర్ రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఇప్పటికే 8 మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తయి నగరానికి ప్రధాన రహదారులుగా సేవలు అందిస్తున్నాయి. కరకంబాడి– రేణిగుంట రోడ్డులను కలుపుతూ తిమ్మినాయుడుపాలెం మీదుగా కాటన్ మిల్లు రైల్వే గేట్ వరకు రెండు కిలోమీటర్ల పొడవుతో 80 అడుగుల మాస్టర్ పాన్ రోడ్డు అభివృద్ధికి నడుం బిగించారు. ప్రస్తుతం ఈ మాస్టర్ ప్లాన్ రోడ్డు అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. అక్టోబర్ చివర కల్లా రెండు ప్రధాన రోడ్లను కలుపుతూ బృహత్ ప్రణాళికతో రూపొందించిన మాస్టర్ రోడ్డు నగరవాసులకు అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం ఎర్త్ వర్క్ గ్రావెల్ లెవెలింగ్ పనులు దాదాపు పూర్తయ్యాయి.


ఏపీ సీపీఎస్ ఎంప్లాయీస్ కమిటీ ఎంపిక



నియామక పత్రాలు అందజేస్తున్న చీర్ల కిరణ్

తిరుపతి కల్చరల్: ఏపీ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా నూతన కమిటీని ఎంపిక చేసినట్లు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీర్ల కిరణ్ తెలిపారు. ఆయన శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. జిల్లా అధ్యక్షుడిగా వి.పవన్, ప్రధాన కార్యదర్శిగా పీవీ.సుబ్బారెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శిగా ధరణికుమార్, ఆర్థిక కార్యదర్శిగా ఎస్.హేమంత్, ఉపాధ్యక్షులుగా సునీల్‌కుమార్, శ్రీహరి, శివ, యుగంధర్‌రెడ్డి, శివప్రసాద్, సురేష్, సలీమ్, పవన్‌కుమార్ రాజు, ప్రేమ్‌కుమార్, నాగరాజు, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా రఘువర్మ, నాగరాజు, విజయలక్ష్మి, వెంకటేష్, వెంకటేశ్వర్లు, అంకయ్య, ప్రభాకర్, విజయ్‌కుమార్, ముత్తువేలు, జయప్రకాష్, వెంకటయ్య, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా జి.రేఖ, ప్రధాన కార్యదర్శిగా మంజును నియమించినట్టు తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

సినీనటులు ప్రభుదేవా, వేణు

తిరుమల: శ్రీవారిని శుక్రవారం డ్యాన్స్ మాస్టర్, సినీ నటుడు ప్రభుదేవా, సినీ నటుడు వేణు, పుదుచ్చేరి ప్రభుత్వ విప్ ఆర్ముగం దర్శించుకున్నారు. వారికి అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డూ, ప్రసాదాలతో సత్కరించారు.

సీఎంకు స్వాగతం




రేణిగుంట విమానాశ్రయంలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెంట ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సీఎంకు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ రేణిగుంట ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి, ఆకర్ష్‌రెడ్డి, చొక్కారెడ్డి జగదీశ్వర్ రెడ్డి, టీటీడీ గోసంరక్షణ ట్రస్ట్ సభ్యుడు రామ్‌సునీల్‌కుమార్‌రెడ్డి

మాతమ్మకు సారె సమర్పించిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



సారె తీసుకువస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని అనిచెరువు గ్రామంలో మాతమ్మ తిరునాళ్ల ఘనంగా జరుతోంది. ఈ క్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి శుక్రవారం అమ్మవారికి సారె సమర్పించారు. ఆయన గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ డివిజన్ అధ్యక్షుడు చిట్టిబాబు, నాయకులు సురేంద్ర, ప్రకాష్, భాస్కర్‌రెడ్డి, మారయ్య రెడ్డి, నాగయ్య, మునిరాజా, సుధాకర్ పాల్గొన్నారు.

గడప గడపలో ఆత్మీయ పలకరింపునకు విశేష ఆదరణ



స్థానికులతో మాట్లాడుతున్న చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి మంగళం : చంద్రగిరి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తన భర్త ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని చెవిరెడ్డి లక్ష్మి తెలిపారు. ఆమె శుక్రవారం రణధీర్‌పురం పంచాయతీ బీటీఆర్‌కాలనీలో పంచాయతీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సర్పంచ్ లీలావతి ఆధ్వర్యంలో గడప గడపలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆమెకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. చేసిన మేలును గుర్తు పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని చెవిరెడ్డి లక్ష్మి స్థానికులను కోరారు. అనంతరం ప్రమాదంలో గాయపడిన బీటీఆర్ కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త రమణయ్యను పరామర్శించారు. పక్షవాతంతో బాధ పడుతున్న ఎంపీటీసీ లక్ష్మయ్య సోదరి ఆదిలక్ష్మికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో సప్తగిరినగర్ పంచాయతీ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, తుంటి సుధాయాదవ్ పాల్గొన్నారు.

10 నుంచి చంద్రగిరిలో మహాభారత ఉత్సవాలు



పోతురాజు ఉత్సవమూర్తిని తీసుకువస్తున్న మహాభారత ఉత్సవ నిర్వాహకులు

చంద్రగిరి(తిరుపతి రూరల్): చంద్రగిరిలో ఆగస్టు 10వ తేదీ నుంచి మహాభారత ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ధర్మ రాజ స్వామి ఆలయం నుంచి పోతురాజు ఉత్సవ విగ్రహాన్ని మూలస్థానమ్మ ఆలయం వరకు ఊరేగించారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. పినపెద్ద విరూపాక్షి శంకర్ రెడ్డి, గ్రామస్తులు మునిరామిరెడ్డి, మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దాము, సుధాకర్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

మూలస్థాన ఎల్లమ్మ ఆలయానికి విరాళాలు



హితేంద్రనాథ్‌రెడ్డిని సత్కరిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

చంద్రగిరి(తిరుపతి రూరల్): చంద్రగిరి గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణం కోసం ఐతేపల్లికి చెందిన మునిచంద్ర యాదవ్, మునిశ్రీకాంత్ యాదవ్, అరుణ, సావిత్రమ్మ, సుబ్రమణ్యం రూ.1,00,116 విరాళంగా ఇచ్చారు. పిచ్చినాయుడుపల్లి వాసులు రూ.1,55,016 అందజేశారు. వారిని ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈవో రామకృష్ణారెడ్డి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా చంద్రగిరి బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల కరస్పాండెంట్ హితేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

50 మందికి హెల్త్ కార్డులు పంపిణీ



చంద్రగిరి(తిరుపతి రూరల్): చంద్రగిరి మూలస్థాన ఎల్లమ్మ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 50 మంది మెకానిక్‌లకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కమిటీ అధ్యక్షుడు కొవ్వూరు కుమార్, ఉపాధ్యక్షుడు ముప్పాల వెంకటేష్ మాట్లాడుతూ మెకానిక్ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే హెల్త్ కార్డులు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శులు హరి, రాజశేఖర్, మార్కొండ, పళణి, కోశాధికారి నాగరాజు, అన్వర్‌బాష, సురేష్ పాల్గొన్నారు.



Happy Birthday
మంజుల రెడ్డి
ధనుష్ రెడ్డి
శ్రీ కె.రామచంద్రా రెడ్డి గారు
సర్పంచ్, తిరుచానూరు
మాకు అత్యంత ఆత్మీయులు, ప్రతిక్షణం
నా శ్రేయస్సుకోరే మా అన్న శ్రీ రామచంద్రారెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
మీరు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని
మనసారా కోరుకుంటూ...
ఎస్.సురేష్‌రెడ్డి (Suri)
సర్పంచ్, ముండ్లపూడి



క్లుప్తంగా

బాలికలకు విద్యా సామగ్రి, సరుకుల వితరణ


బాలికలకు విద్యాసామగ్రి, సరుకులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: జీవకోన క్రాంతినగర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస విద్యాలయం వసతి గృహంలోని బాలికలకు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బి.మునికృష్ణమనాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం విద్యాసామగ్రి, నిత్యావసర సరుకులు వితరణ చేశారు. లయన్స్ సభ్యుడు లోకేష్ బాబు తండ్రి ఇ.గురుస్వామి నాయుడు వర్ధంతిని బాలికల మధ్య జరుపుకున్నారు. అనంతరం తన తండ్రి జ్ఞాపకార్థం లోకేష్ బాబు సహకారంతో బాలికలకు విద్యా సామగ్రి, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి ముబారక్ బాషా, కోశాధికారి వినోద్ వెంకటాచలం, సభ్యులు రాజేంద్రప్రసాద్, ఎంఆర్.రాజా, మేరీ, సాకం కృష్ణమూర్తి, మురళి తదితరులు పాల్గొన్నారు.

జన హితమే లక్ష్యంగా ముందడుగు

- ఆదర్శ సర్పంచ్‌గా రామచంద్రారెడ్డి
- ఎమ్మెల్యే చెవిరెడ్డి స్ఫూర్తితో సేవలు
- ఎన్నుకున్న వారి శ్రేయస్సుకే ప్రాధాన్యం
- బడుగుల బంధువుగా ప్రశంసలందుకుంటున్న ఆర్ఆర్


గడగ గడపకూ ఆత్మీయ పలకరింపులో ఎమ్మెల్యే చెవిరెడ్డి, మోహిత్‌రెడ్డితో రామచంద్రారెడ్డి (ఫైల్)


రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సర్పంచ్ రామచంద్రారెడ్డి (ఫైల్)

తిరుచానూరు(చంద్రగిరి) : జన హితమే లక్ష్యంగా.. ఎన్నుకున్న వారి శ్రేయస్సుకే ప్రాధాన్యమిస్తూ తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి ప్రశంసలందుకుంటున్నారు. పద్మావతి అమ్మవారు కొలువైన తిరుచానూరులో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రోత్సాహంతో సుపరిపాలనను అందిస్తున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి గుండెల్లో చోటు సంపాదించుకున్నారు. వార్డు సభ్యుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, రెండు పర్యాయాలు తిరుచానూరు సర్పంచ్‌గా అత్యధిక మెజార్టీ గెలుపొంది విశిష్ట సేవలను అందిస్తున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్ఫూర్తితో పేదలకు అండగా నిలుస్తున్నారు. ఏటా పంచమీ తీర్థం, ఆడి కృత్తిక పర్వదినాల్లో తనపల్లె సుబ్రమణ్య స్వామి, తిరుచానూరులో సుమారు 30వేలకు పైగా భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. అలాగే ప్రతి శనివారం సుమారు 5వేల మంది అమ్మవారి భక్తులకు నాణ్యమైన భోజనాన్ని వితరణగా అందిస్తున్నారు.

ఆపదవేళ తోడుగా

కరోనా కష్టాల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేదని పరిస్థితి. ఆ సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. వాటిని సక్రమంగా ప్రజలకు అందించడంతో పాటు తనవంతు సాయంగా వ్యక్తిగత నగదుతో చేయూతనందించారు.అలాగే పంచాయతీ పరిధిలో ఎవరైనా మృతి చెందితే ఉచితంగా వినియోగించుకునేందుకు రెండు బాడీ ఫ్రీజర్లతోపాటు అంతిమయాత్ర కోసం వైకుంఠ రథాన్ని అందజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి సహకారంతో సుమారు రూ.5కోట్ల తుడా నిధులతో శ్మశాన వాటికను అభివృద్ధి చేస్తున్నారు. ప్రతి సంక్రాంతి, దసరాకు పారిశుద్ధ్య కార్మికులకు జీతాలను పెంచడంతో పాటు వారి కష్టానికి తగ్గట్టు ప్రోత్సాహక నగదు, దుస్తులు, నిత్యవసర సరుకులు అందిస్తున్నారు. ఆటో కార్మికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించారు. యూనిఫామ్ పంపిణీ చేశారు. మన ఊరు–మన బాధ్యత పేరిట ప్రజలకు తన ఫోన్ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చారు.


మోహిత్‌రెడ్డి పర్యటనలో రామచంద్రారెడ్డి (ఫైల్)


కార్మికులకు సరుకులు, దుస్తులు అందిస్తూ..(ఫైల్)

అభాగ్యులకు అపన్న హస్తం

అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతో మంది అభాగ్యులకు ఆపన్న హస్తం అందిస్తున్నారు. పంచాయతీ ఉద్యోగి ప్రమాదంలో గాయపడటంతో ఆర్థిక సాయం చేశారు. ఇటీవల ఓ యువకుడి కంటి ఆపరేషన్‌కు రూ.75వేలు విరాళంగా అందజేశారు. అలాగే ఎందరో పేద యువతుల వివాహాలకు ఆర్థికసాయం అందించారు. క్రీడాకారులను ప్రోత్సహించారు. ఉన్నత చదువులకు సాయం చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు.

ఆకట్టుకుంటున్న వాయిద్య పరికరాల ప్రతిమలు


ప్రకాశం రోడ్డు కూడలి వద్ద ఏర్పాటు చేసిన వాయిద్య పరికరాల ప్రతిమలు

తిరుపతి నగరంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లను బాగు చేయడంతోపాటు ప్రధాన కూడళ్లలో ఫ్రీ లెఫ్ట్‌లు ఏర్పాటుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీటీడీ సహకారంతో ప్రకాశం రోడ్డులోని ఫ్రీ లెఫ్ట్ వద్ద భారతీయ సంస్కృతిని తెలియజేసేలా వివిధంగా వాయిద్య పరికరాల ప్రతిమలను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా జాతీయ పక్షి నెమలి బొమ్మను ఏర్పాటు చేశారు. వీటిని స్థానికులు చూసి ఆనందిస్తున్నారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి


నెమలి ప్రతిమ











నేడు అవిలాలలో విద్యుత్ అంతరాయం

తిరుపతి రూరల్: తిరుపతి ఆర్డీవో కార్యాలయం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎస్పీడీసీఎల్ తిరుపతి రూరల్–2 ఏఈ కత్తి నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అవిలాల, లింగేశ్వరనగర్, సుబ్బయ్యకాలనీ, ధనలక్ష్మినగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య పరీక్షలు


మాట్లాడుతున్న నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి

తిరుపతి రూరల్: ఆరోగ్యవంతమైన చంద్రగిరి లక్ష్యంగా నియోజకవర్గంలో ఉచితంగా వైద్య, ఆరోగ్య పరీక్షలు చేపట్టినట్టు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, తుడా కార్యదర్శి లక్ష్మి తెలిపారు. ఆమె శుక్రవారం తిరుపతి రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ తుడా చైర్మన్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే వినూత్నంగా వైద్య శిబిరాలు చేపట్టామన్నారు. ఇప్పటికే చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాలెం, పాకాల, రామచంద్రాపురం, చంద్రగిరి మండలాల్లోని అన్ని సచివాలయాల్లో వైద్య శిబిరాలు పూర్తి చేసినట్టు చెప్పారు. ఈ నెల 24 నుంచి తిరుపతి రూరల్ మండలంలో ఉచిత మెగా వైద్య పరీక్షల శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం తిరుమలనగర్, బ్రాహ్మణపట్టు, దుర్గసముద్రం, సీమల్లవరం సచివాలయాల్లో వైద్య పరీక్షలు చేస్తారని వెల్లడించారు. పరీక్షలకు వచ్చే వారికి ఉచితంగా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, మందులు అందిస్తామన్నారు. సమావేశంలో డీఎల్‌డీవో సుశీలాదేవి, డీఎల్‌పీవో రూపారాణి, ఎంపీడీవో వెంకటనారాయణ పాల్గొన్నారు.

డిపాజిట్లకు అధిక వడ్డీ

తిరుపతి అర్బన్: రెప్కో బ్యాంక్‌లో నగదు డిపాజిట్లకు అధిక వడ్డీ చెల్లిస్తున్నామని మేనేజర్ తెన్నావన్ శుక్రవారం తెలిపారు. ప్రధానంగా వృద్ధులకు 400 రోజులకు డిపాజిట్ చేస్తే 8.25 శాతం, ఇతరులకు 7.75 శాతం వడ్డీ ఇస్తున్నట్టు పేర్కొన్నారు. 18 నెలలకు మహిళలు డిపాజిట్ చేస్తే 7.65 శాతం లభిస్తుందని వివరించారు. ఈ అవకాశం ఆగస్టు 31 వరకు మాత్రమే ఉంటుందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 0877 2258802, 9490181510లో సంప్రదించాలని కోరారు.

వరసిద్ధుని సేవలో ఐటీ డైరెక్టర్

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని తెలుగు రాష్ట్రాల ఇన్‌కమ్ ట్యాక్స్ అడిషన్ డెరెక్టర్ రాఘవేంద్ర దర్శించుకున్నారు. శుక్రవారం ఆయన కుటుంబ సమేతంగా విచ్చేయగా ఆలయ ఏఈఓ ఎస్వీ కృష్ణారెడ్డి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు.







జన్మదిన
శుభాకాంక్షలు
Happy Birthday
RAMACHANDRA REDDY
GARU
ఆత్మీయ పలకరింపుతో అందరి హృదయాలలో స్థానం
సంపాదించుకున్న మాకు అత్యంత ఆప్తులు,
మా మార్గదర్శి, మా అన్నగారు
శ్రీ రామచంద్రారెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
కె.గంగాధర్ రెడ్డి
తిరుచానూరు
యు.సుబ్రమణ్యం రెడ్డి
వి.వి.నగర్, తిరుచానూరు

దోబీ ఘాట్‌కు 50 సెంట్ల స్థలం కేటాయింపు



దోబీ ఘాట్ స్థలంలో పూజలు చేసి బోర్డు ఏర్పాటు చేస్తున్న రజక సంఘం నేతలు

తిరుపతి కల్చరల్: ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చొరవతో రజకుల దోబీ ఘాట్‌కు ప్రభుత్వం తిరుపతి అర్బన్ మండలం తిమ్మినాయుడు పాళెంలోని సర్వేనెంబర్ 84లో 50 సెంట్ల స్థలాన్ని కేటాయించింది. దీంతో రజకులు శుక్రవారం గాయత్రి రజక సహకార సేవా సంఘం, వినాయక వీరభద్ర రజక సహకార సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆ స్థలంలో పూజలు చేశారు. అనంతరం అక్కడ దోబీ ఘాట్‌కు సంబంధించి బోర్డు ఏర్పాటుచేశారు. రజక సంఘ నేత అక్కినపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతి నగరంలో రజక కులవృత్తిదారులు సుమారు 60 కుటంబాల వారు బట్టలు ఉతికేందుకు వసతి లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని గతంలో ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఇటీవల ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే తిరుపతి అర్బన్ తహసీల్దార్, జిల్లా కలెక్టర్‌తో చర్చించి దోబీ ఘాట్ కోసం 50 సెంట్ల స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఏపీ రాష్ట్ర రజక జనసేవా సంఘం అధ్యక్షుడు లింగయ్య, సురేంద్ర, గాయత్రి రజక సహకార సేవా సంఘం, వినాయక వీరభద్ర రజక సహకార సేవా సంఘ సభ్యులు, రజకులు పాల్గొన్నారు.

హాస్టల్ సీట్లు కల్పించాలని వినతి



టీటీడీ డీఈవోకు వినతి పత్రం అందజేస్తున్న వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు

తిరుపతి ఎడ్యుకేషన్ : టీటీడీ జూనియర్ కళాశాలల్లో సీట్లు పొందిన పేద విద్యార్థులందరికీ హాస్టల్ సీట్లు కల్పించాలని వైఎస్సార్ విద్యార్థి విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి కోరారు. ఆయన శుక్రవారం టీటీడీ డీఈవో భాస్కర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమ ప్రాంతాల్లోని ఎందరో విద్యార్థులకు టీటీడీ జూనియర్ కళాశాలలు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఏటా ఈ కళాశాలల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. వారికి కళాశాల సీట్లతో పాటు హాస్టల్ సీట్లు కల్పించి వారి ఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. మణి, ప్రదీప్, ప్రశాంత్, ప్రసన్నరెడ్డి, బాషా, సుబ్రమణ్యం, కేదార్ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి



ర్యాలీ చేస్తున్న ప్రజా సంఘాల నేతలు

తిరుపతి కల్చరల్: మణిపూర్‌లో ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగించడంతోపాటు అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా నేత చిన్నం పెంచలయ్య, ఏఐటీయూసీ జిల్లా నేత రాధాకృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి నదియా డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరిగిన పాశవిక చర్యలను ఖండిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ విగ్రహం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు క్యాండిల్ ప్రదర్శన చేపట్టారు. వారు మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్లు జరుగుతున్నా ప్రధాని మోదీ, అమిత్‌షా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్నా కళ్లప్పగించి చూస్తున్న మోదీ, అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలన్నారు. నిందితులను తక్షణమే కఠినంగా శిక్షించాలని, లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వి.జయలక్ష్మి, ఏఐటీయూసీ నేత ఎస్.రవి, ఏఐఎస్ఎఫ్ నేత నవీన్, ఏఐవైఎఫ్ నేత రామకృష్ణ, ఏఐటీయూసీ నాయకులు ఎస్.శివ, మహేంద్ర, నరసింహులు, రామచంద్రయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నం కాళయ్య, బి.నాగభూషణం, డప్పు సూరి, మంజుల, ప్రమీల, హరిత, అఖిల, పార్వతి, మునీశ్వర్, నాగరాజు పాల్గొన్నారు.

కళాకారులకు రంగస్థలి సత్కారం



కళాకారులను సత్కరిస్తున్న రాయలసీమ రంగస్థలి ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: వివిధ వేషధారణలతో ప్రేక్షకులను రంజిపజేస్తూ నాటక రంగ వికాసానికి కృషి చేస్తున్న 20 మంది కళాకారులను రాయలసీమ రంగస్థలి శుక్రవారం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, కార్యదర్శి కేఎస్.రాజా, కళాకారులు పద్మనాభన్, పొన్నాల జేజిరెడ్డి, శాంబోలు హరినాథ్, కేశవులురెడ్డి, కోదండపాణి, గంగయ్య, చెంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది మృతికి సంతాపం



ఇరుగు గురుస్వామి (ఫైల్)

తిరుపతి లీగల్ : తిరుపతికి చెందిన సీనియర్ న్యాయవాది ఇరుగు గురుస్వామి(68) మృతికి శుక్రవారం న్యాయమూర్తులు, న్యాయవాదులు సంతాపం తెలిపారు. తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి కోర్టు హాలులో సంతాప సభ నిర్వహించారు. తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి గురునాథ్, తిరుపతి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వెంకటకుమార్, న్యాయవాదులు మాట్లాడుతూ ఇరుగు గురుస్వామి సేవలను కొనియాడారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సంతాప సభలో తిరుపతిలోని వివిధ కోర్టుల న్యాయమూర్తులు, న్యాయవాదులు, పాల్గొన్నారు. న్యాయవాదులు శుక్రవారం విధులకు హాజరుకాలేదు.

40ఏళ్లకు పైగా న్యాయవాది వృత్తిలో..

సీనియర్ న్యాయవాది ఇరుగు గురుస్వామి రైతు కుటుంబానికి చెందిన వారు. ఆయన తిరుపతిలో 40ఏళ్లకు పైగా న్యాయవాద వృత్తిని నిర్వహించారు. ప్రభుత్వ న్యాయవాదిగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, రైల్వే, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించారు. రెండేళ్ల క్రితం కోవిడ్‌తో అనారోగ్యంపాలైన ఆయన శుక్రవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో చెన్నైలో తుదిశ్వాస విడిచారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు పాకాల మండలం, గాదంకి సమీపంలోని గుడివారిపల్లిలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు.



HAPPY BIRTHDAY
చింతల సుబ్రమణ్యం రెడ్డి
ఎం.పి.టి.సి., తిరుచానూరు
తిరుచానూరు సర్పంచ్
రామచంద్రారెడ్డి గారు
మా గమనం ... మా గమ్యం నీవే... ప్రజల గుండెల్లో వెలుగు నీవే....
ప్రజా సేవలో వడివడిగా అడుగులు వేస్తూ...
ప్రజాభిమానాన్ని కొల్లగొట్టిన మా ఆత్మీయ
మామ గారికి... ఇవే మా
జన్మదిన
శుభాభినందనలు
చింతల లోకేష్ రెడ్డి
వార్డుసభ్యులు, తిరుచానూరు
చింతల హరిక్రిష్ణా రెడ్డి
కాంట్రాక్టర్, నందిత కన్‌స్ట్రక్షన్స్,
తిరుచానూరు



మహిళా భవనం ప్రారంభం


మహిళా భవనాన్ని మహిళలకు కేటాయిస్తూ పంచాయతీ రెజల్యూషన్‌ను అందజేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి మంగళం : మహిళాభ్యుదయం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలుచేస్తోందని వైఎస్సార్‌ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌ రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం మంగళం రణధీర్‌ పురం పంచాయతీలోని స్వయం సహాయక సంఘాల సమావేశాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన భవనాన్ని ప్రారంభించారు. పంచాయతీ రెజల్యూషన్‌ ప్రతిని మహిళా సంఘాలకు అందజేశారు. మోహిత్‌ రెడ్డి మాట్లాడుతూ మహిళ గౌరవింపబడే ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని పెద్దల మాటని తెలిపారు. ఈ క్రమంలోనే సీఎం జగనన్న మహిళల సాధికారత కోసం అనేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అమ్మ ఒడి, చేయూత, ఇంటి పట్టాలు వంటి తదితర పథకాలను మహిళల పేరుతోనే అమలుచేస్తున్నారని వివరించారు. రణధీర్‌పురం పంచాయతీ పరిధిలో 94 సంఘాలు, 3 గ్రామ సమాఖ్యలు ఉన్నాయని తెలిపారు. వీరందరికీ రూ.21.85 కోట్లు బ్యాంక్‌ రుణాలు అందజేసినట్లు చెప్పారు. రూ.55.47 లక్షల సున్నా వడ్డీ రుణాలతో పాటు రూ.1.80 కోట్ల శ్రీనిధి బ్యాంక్‌ నుంచి రుణాలు అందించామని వివరించారు. ఆసరా పథకం కింద 756 మందికి 3.75 కోట్లు నిధులు అందించినట్లు వివరించారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా నేడు కుటుంబానికి, సమాజాభివృద్ధికి దోహదపడేలా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌ రెడ్డి కూడా మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మహిళా భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌ రెడ్డి తనయుడిగా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఇవ్వాలని, 2024 ఎన్నికల్లో ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, సర్పంచ్‌ లీలావతి, లక్ష్మినారాయణ, ఉప సర్పంచ్‌ మల్లె మొగ్గల ఉమాపతి, ఎంపీటీసీలు నారాయణ రెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్‌ రోగులకు ఉచిత రవాణా



తిరుపతి తుడా: స్విమ్స్‌ ఆస్పత్రికి వచ్చే రోగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తూ టీటీడీ తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అలిపిరి రోడ్డు స్విమ్స్‌ సర్కిల్‌ నుంచి స్విమ్స్‌, శ్రీ పద్మావతి ఆస్పత్రులకు వెళ్లే రోగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించింది. మెయిన్‌ రోడ్డు సిమ్స్‌ సర్కిల్‌ నుంచి ఆస్పత్రికి వెళ్లేందుకు రోగుల కోసం నాలుగు అత్యాధునిక బ్యాటరీ వాహనాలను కేటాయించారు. ఒకేసారి 16 మంది రోగులు, వారి సహాయకులను తీసుకెళ్లే బ్యాటరీ హెవీ వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చారు. స్విమ్స్‌ కూడలి (వాల్మీకి కూడలి) నుంచి స్విమ్స్‌ ఆస్పత్రి వరకు రెండు బ్యాటరీ వాహనాలు, అలాగే స్విమ్స్‌ ఆస్పత్రి నుంచి శ్రీ పద్మావతి ఆస్పత్రి వరకు మరో రెండు వాహనాలను నడుపుతున్నారు. ర్యాండమ్‌గా వాహనాలను నడిపించేందుకు అధికారిని కూడా నియమించారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ బ్యాటరీ వాహనాలు రోగుల సేవలో తరిస్తున్నాయి. ఇలాగే బర్డ్‌, శ్రీ పద్మావతి చిన్నపిల్లల కార్డియాక్‌ ఆస్పత్రి వరకు వాహనాలను నడపాలని పలువురు కోరుతున్నారు.





నేడు దేవనర్తకి నాటక ప్రదర్శన

రేణిగుంట: పురాతన కళల ప్రోత్సాహంలో భాగంగా మండలంలోని గాజులమండ్యంలో శనివారం రాత్రి శ్రీ వివేకానంద నాట్య మండలి ఆధ్వర్యంలో దేవనర్తకి నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్‌ జువ్వల ధనంజయరెడ్డి తెలిపారు. గాజుల మండ్యానికి చెందిన రంగస్థల నటుడు, హాస్యబ్రహ్మ పూడి కేశవులు రెడ్డి, అపర్ణ, రమణశ్రీ వంటి రంగస్థల నటులు నాటకంలో ప్రధాన పాత్రలు పోషిస్తారని పేర్కొన్నారు.

ఘనంగా మణిద్వీప పూజలు

శ్రీకాళహస్తి: పట్టణంలోని బజారువీధిలో వెలసిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారంమణిద్వీప పూజలు వైభవంగా నిర్వహించారు. అధిక శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. తదుపరి అమ్మవారికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. మహిళా భక్తులు మణిద్వీప వర్ణన పూజను తొమ్మిది రకాల పూలు, గాజులతో ఘనంగా నిర్వహించారు. సుమారు 80మంది మహిళా భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పాలకమండలి, వాసవి మహిళామండలి, వాసవి సేవకులు, వాసవి యువసేన సభ్యులు పాల్గొన్నారు.





